క్లుప్తంగా

రేపు ప్రముఖ వైద్య నిపుణుల రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుండి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె సంబంధిత జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అలాగే ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణురాలు డాక్టర్ నిహారిక క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్, క్యాన్సర్ రోగులను క్రమం తప్పకుండా అనుసరించడం, ఇతర క్యాన్సర్ సంబంధిత సంప్రదింపులు అందుబాటులో ఉంటాయన్నారు. ఆసుపత్రిలో నూతనంగా డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించడం జరిగిందని, కిడ్నీ సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయన్నారు. ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ వరలక్ష్మి ప్రతి రెండవ, నాల్గవ శనివారం సాయంత్రం ఓపీ చూడటం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 08568 286189, 9963170177 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

ఘనంగా ఆరాధన మహోత్సవాలు

వేంపల్లె : మండలంలోని తాటిమాకులపల్లెలో యోగానంద గురివిరెడ్డి స్వామి ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బండలాగు పోటీలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి బహుమతిని బొజ్జ ఓబుల్‌రెడ్డి రూ.50 వేలు, 2వ తేళ్ళురెడ్డి రూ.40వేలు, 3వ నంద్యాల విశ్వనాథ్‌రెడ్డి రూ.30వేలు, 4వ ఎద్దుల రవీంద్రనాథ్‌రెడ్డి రూ.20వేలు, 5వ లింగారెడ్డి శ్రీకాంత్ రెడ్డి రూ.10వేలు గెలుపొందున్నారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహక కమిటీ చైర్మన్ పీవీ మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సమావేశం

ఎర్రగుంట్ల : మున్సిపల్ అత్యవసర కౌన్సిల్ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శేషయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందాలి

వీరపునాయునిపల్లె : ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పార్టీలకు అతీతంగా అందరికి మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ సభాభవనంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం రాయితీలతో అందజేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగుదేశం నాయకులు ఎమ్మెల్యే చెప్పారని అధికారులు కూడా విధిలించడం జరుగుతోందన్నారు. రాజకీయాలు శాశ్వతం కాదన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ లక్ష్మీదేవి, మండల విద్యాశాఖాధికారి 2 అనిత, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విద్యా వలంటీర్లకు శిక్షణ

చింతకొమ్మదిన్నె : స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం అక్షర ఆంధ్ర(ఉల్లాస్) కార్యక్రమంలో భాగంగా విద్యా వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో నిరక్షరాస్యులను గుర్తించి మహిళలను అక్షరాస్యులుగా చేయడంలో విద్యా వలంటీర్ల పాత్ర ముఖ్యమైనదన్నారు. అక్షరాస్యత పెంపొందించడానికి కృషి చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ వెంకటసుబ్బారెడ్డి కోరారు. ఎంఈఓ రమాదేవి, వెలుగు ఏపీఎం వెంకట్రమణరావు, ఉపాధి ఏపీఓ రామానుజులరెడ్డి, వెలుగు సీసీలు, వీఓఏలు, విద్య వలంటీర్లు పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి

ఎర్రగుంట్ల : దేశంలో 2030 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఎంపీడీవో వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల శక్తి భవన్‌లో పొదుపు సంఘాల మహిళలకు ఉల్లాస్-అక్షర ఆంధ్ర కార్యక్రమంపై వలంటీర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం జగదీశ్వరి, అడల్ట్ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఉల్లాస్-అక్షర ఆంధ్ర కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్ శేషయ్య మెప్మా సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

దొడియంలో అశ్లీల నృత్యాలు

మైలవరం : దొడియం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా రికార్డు డ్యాన్సులతో అశ్లీల నృత్యాలు చేస్తున్నారంటూ పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో మైలవరం ఎస్‌ఐ శ్యాం సుందర్‌రెడ్డి గ్రామంలోనికి వెళ్లి సౌండ్‌బాక్స్‌ను పనులు గొట్టారు. దీంతో గ్రామంలోని కొంత మంది యువకులు ఎస్‌ఐతో వాగ్వివాదానికి దిగారు.

అవసరం మేరకే ఎరువులు వాడాలి

కమలాపురం : రైతులు తాము సాగు చేసిన పంటలకు అవసరం మేరకు మాత్రమే ఎరువులను వాడాలని, మోతాదుకు మించి ఎరువులు వాడరాదని ఏఓ సరస్వతి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆమె విజిలెన్స్ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. నిల్వ ఉన్న ఎరువులను, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్‌లో సరిపోల్చి చూశారు. ఎరువుల నిల్వ, ధరల పట్టికను ప్రతి రోజు అప్‌డేట్ చేసి ప్రదర్శించాలన్నారు.

కోలాహలంగా వినాయక నిమజ్జన వేడుకలు

పులివెందుల / టౌన్ : వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మూడవ రోజు శుక్రవారం వినాయక నిమజ్జన వేడుకలు కోలాహలంగా జరిగాయి. పట్టణంలోని భాకరాపురం వివిధ ప్రాంతాలలోని వినాయకుని మండపాలలో వినాయకుడిని డప్పు వాయిద్యాల మధ్య యువకులు చిందులేస్తూ నిమజ్జనానికి తరలించారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం కార్యాలయం వద్ద ఉదయం అన్నదానం నిర్వహించారు. పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. పట్టణంలోని భాకరాపురంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్ గండి రాముల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం, 21వ వార్డులో కౌన్సిలర్ కోడి రమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం, నాదమ్మ వీధిలో వైఎస్సార్‌సీపీ నాయకులు తరుణ్, ప్రదీప్‌లు ఏర్పాటు చేసిన వినాయక మండపం, చిన్నప్ప రాముల దగ్గర విద్యార్థి విభాగం నాయకుడు జస్వంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన వినాయక మండపం, నగిరిగుట్టలో సాతుపాటి వెంకటపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను,



పులివెందుల : భాకరాపురం వినాయకుడి నిమజ్జన కార్యక్రమంలో మహిళలు, యువకులు

మారుతి హాలు రోడ్డులో శ్రీఏకదంత వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహ దాత అంజిక పల్లె నారాయణస్వామి ఏర్పాటు చేసిన వినాయకుని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌తో కలిసి సందర్శించి ఆత్మీయ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పులివెందుల రూరల్ : నల్లగొండువారిపల్లెలో లడ్డు వేలంపాటలో గ్రామానికి చెందిన కరుణాకర్‌రెడ్డి రూ.1.61లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వేంపల్లెలో..

వేంపల్లె : ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో గణపతి ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు డైరెక్టర్ ఏపీఎస్ కుమార్ స్వామి గుప్తా పేర్కొన్నారు. శుక్రవారం ఎస్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ఆధ్వర్యంలో వివిధ వేషధారణలతో వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. దాదాపు 50అడుగుల గణనాథుని నందిపల్లె గ్రామ సమీపంలో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

కమలాపురంలో..

కమలాపురం : పట్టణంతో పాటు మండలంలోని కొండాయపల్లె, రామాపురం, గంగవరం, విభరాపురం, అప్పాయపల్లె, పెద్దచెప్పలి, చిన్నచెప్పలి, పడిపిరాళ్ల, పందిళ్లపల్లె తదితర గ్రామాలలో గణేష్ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై ఏర్పాటు చేసి ఊరేగింపు నిర్వహించి అనంతరం నిమజ్జనం చేశారు. సీఐ ఎస్‌కే రోషన్, ఎస్‌ఐ విద్యాసాగర్ కుందూ నది వద్ద బందోబస్తు నిర్వహించారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాల నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్‌ఐ రవికుమార్ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు.

వేములలో..

వేముల : మండల వ్యాప్తంగా వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. కోలాటాలు, చెక్కభజనలు ఆకట్టుకున్నాయి. గ్రామాల్లో అన్నిచోట్ల అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మండలంలోని కలమల్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో 20 గణనాథులు, ఎర్రగుంట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో సుమారు 25 గణనాథులను నిమజ్జనం తరలించారు. పెన్నానదిలో తహసీల్దార్ కోడెనాగభూషణం, ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథ్‌రెడ్డిలు బందోబస్తును పరిశీలించారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని పలు గ్రామాల్లో వినాయకుని నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు, పెద్దలు, మహిళలు డీజే పాటలకు చిందులు వేస్తూ రంగులు చల్లుకుంటూ గ్రామోత్సవాలు నిర్వహించారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

తొండూరులో..

తొండూరు : మండలంలోని గ్రామాల్లో గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. కోలాటం, చెక్కభజనలు ఆకట్టుకున్నాయి. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇనగలూరు సమీపంలో ఉన్న రాజగుండు సాగర్ వద్ద పోలీసులు బందోబస్తు మధ్య వినాయక నిమజ్జనం ఏర్పాటు చేశారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండలంలోని గ్రామాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

మైలవరంలో..

మైలవరం : మైలవరం, పెద్దముడియం మండలాల్లో వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. కుందూనది వద్ద, నెమళ్లదిన్నె బ్రిడ్జి వద్ద, వేపరాల పెన్నానదిలో, కొనా అనంతపురం వద్ద ఉన్న జీఎన్‌ఎస్‌ఎస్ కాలువలో నిమజ్జన కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు సీఐ భాస్కర్‌రెడ్డి, ఎస్‌ఐ సుబ్బారావులు ఆధ్వర్యంలో వివరించారు. అన్నదాన కార్యక్రమాలు, చెక్కభజనలు నిర్వహించారు. ప్రస్తుతం కుందూ నది వద్ద నీటి ఉధృతి పెరగడంతో ముందస్తు జాగ్రత్తగా గజ ఈతగాళ్లకు భద్రత సామాగ్రితోపాటు ఆరోగ్య రీత్యా ఎలాంటి సమస్యలు లేకుండా ప్రాథమిక చికిత్స చేయడం కోసం క్యాంపు ఏర్పాటు చేశారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు రూరల్ : మండలంలో వినాయకుడిని నిమజ్జనానికి భక్తులు తరలించారు. పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. అన్నదాన కార్యక్రమం, క్రీడ పోటీలను కమిటీ నిర్వాహకులు నిర్వహించారు. ఎస్. ఉప్పలపాడులో లడ్డూ వేలం పాటలో రూ.40 వేలకు వినయ్ కుమార్‌రెడ్డి సొంతం చేసుకొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని నిమజ్జనోత్సవం వైభవంగా సాగింది. నదిపీటి గంగమ్మ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డు నరెడ్డి అరుణ్‌కుమార్‌రెడ్డి రూ.2లక్షల 35వేలకు దక్కించుకొన్నారు. రంగులు చల్లుకొంటూ యువకులు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : మండలంలోని వెల్లటూరు, చిన్నదాసరిపల్లె, రేపల్లె, నల్లయ్యగారిపల్లె, నాగాయపల్లె, ద్వారకానగర్ తదితర గ్రామాల్లో శుక్రవారం ఘనంగా గణనాథుని నిమజ్జన వేడుకలు నిర్వహించారు. ఎం.కొత్తపేటలో లడ్డు వేలంలో బస్సగారి హరి రూ.2 లక్షలకు దక్కించుకున్నారు. నల్లయ్యగారిపల్లెలో ధనుంజయరెడ్డి రూ. 20వేలకు లడ్డును దక్కించుకున్నారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని పెద్దపుత్త, పెద్దపుత్త ఎస్సీ కాలనీ, దుగ్గాయపల్లె, మిట్టపల్లె, వెంకటేశ్వరపురం, తోల్లగంగనపల్లె, ఆదినిమ్మాయపల్లె, ఏ ఒబాయపల్లె, కొట్లూరు, గోటూరు, అంబవరం, నల్లపురెడ్డిపల్లె, దిగిపపల్లె, గంగాయపల్లె, బాలుగారిపల్లె తదితర గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. లడ్డూ, చెరుకు గడ ప్రసాదాల వేలం పాట నిర్వహించారు. ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట, గోటూరు వంక వద్ద, ఆలంఖానుపల్లె వద్ద గల కేసీ కెనాల్, కమలాపురం మండల పరిధిలోని కుందూ నదిలో నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు. పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.



లింగాలలో నిమజ్జనానికి తరలిస్తున్న గ్రామస్తులు



21వ వార్డులో వినాయకుడిని దర్శించుకుంటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి



పులివెందులలో వినాయకుడిని దర్శించుకుంటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి



వీరపునాయునిపల్లెలో 2.35 లక్షలకు దక్కించుకొన్న నరెడ్డి అరుణ్ కుమార్‌రెడ్డి



ట్రిపుల్‌ఐటీలో సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు



కమలాపురంలో నిమజ్జనం చేసేందుకు గణనాథుడిని తరలిస్తున్న భక్తులు



సింహాద్రిపురంలో నిమజ్జనానికి తరలిస్తున్న వినాయక విగ్రహం



వేముల : గొందిపల్లెలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు



సీకేదిన్నె : లింగారెడ్డిపల్లెలో నిమజ్జనంలో భక్తులు



చిన్నపసుపులలో వినాయకుడి నిమజ్జనం సందర్భంగా చెక్క భజన చేస్తున్న యువకులు, మహిళలు



జమ్మలమడుగు : ఎస్.ఉప్పలపాడులో నిమజ్జనానికి వినాయకుడిని తరలిస్తున్న భక్తులు



ఎం.కొత్తపేటలో లడ్డు వేలం పాటలో రూ.2 లక్షలకు దక్కించుకున్న భక్తుడు బస్సగారి హరి



ఆర్టీపీపీలో నిమజ్జనానికి వినాయకుడిని తరలిస్తున్న యువకులు

ధ్యాన్‌చంద్‌కు ఘన నివాళి

వేంపల్లె : స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జాతీయ క్రీడ హాకీ మాంత్రికుడిగా పేరు పొందిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని కళాశాలలో క్రీడోత్సవాలు కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాయామ విభాగ అధిపతి డాక్టర్ బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ జాతీయ క్రీడ హాకీ ఒకానొకప్పుడు ప్రపంచ దేశాలు కాసించిందని దానికి ప్రధాన తార్కాణం ఏడు సార్లు ఒలంపిక్స్‌లో భారతదేశం స్వర్ణ పతకాలను సాధించిందన్నారు. అలాంటి మహనీయుని జన్మదినాన్ని జరుపుకోవడం అంటే నేడు యువత ఎంతో ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర మాట్లాడుతూ వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహించి ఈనెల 30వ తేదీన బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.



ధ్యాన్‌చంద్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్

అక్రమాలు ఎంతోకాలం కొనసాగవు

లింగాల : ప్రజాస్వామ్యంలో దాడులు, అక్రమ కేసులు, దొంగ ఓట్లు ఎంతోకాలం కొనసాగవని లింగాల మండల వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నాయకురాళ్లు, మాజీ ఎంపీపీ అమృత, మాజీ సర్పంచ్ నవీన, సర్పంచ్ అనూరాధ, ముద్దుగారి రంగమ్మ, కవితక, రామాదేవి, బండి మునిక్కి, నాగాయమ్మ, వెంగమ్మలు తెలిపారు. శుక్రవారం అంబకపల్లెలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీటెక్ రవి మాట్లాడుతూ ఒక స్థాపుపైన దాడి చేయించి ఆ దాడిని రాఘవ టీడీపీ వాళ్లు చేసినట్లుగా మాట్లాడుతున్నారని బీటెక్ రవి అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ నియోజకవర్గ ప్రజలందరికీ ఎవరు దొంగలో, ఎవరూ మంచి నాయకులు తెలుసన్నారు. పులివెందుల నియోజకవర్గంలో వైఎస్సార్ కుటుంబం చేసిన మంచి పనులను చెబుతూ పోతే ఒక్కరోజు సరిపోదన్నారు. తెలుగుదేశం పార్టీ ఈ ప్రాంతానికి చేసిన మంచి పని ఒక్కటైనా బీటెక్ రవి చెప్పాలంటూ అని ప్రశ్నించారు. అలాగే వైఎస్సార్‌సీపీ నుంచి పార్టీ మారిన విశ్వనాథరెడ్డి ఈనెల 2వ తేదీన పార్టీ మారడం జరిగిందని, కింద‌టి నెల 31వ తేదీన రామచిరెడ్డి పార్టీ కార్యక్రమాలపై ఫోన్ చేయడం జరిగిందని, దానిపై స్క్రీన్‌షాట్ పెట్టి బెదిరించడాని రాఘవతోపాటు వైఎస్ భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిలపై విశ్వనాథరెడ్డి కేసు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. విశ్వనాథరెడ్డి ఎవరి మెప్పు కోసమో మాట్లాడుతున్నాడని, కేవలం ఉనికి కోసం పాకులాడుతున్నారని, అలా కాకుండా నిజాయితీగా ప్రజాస్వామ్యబద్ధంగా టీడీపీ నాయకులు వ్యవహరిస్తే బాగుంటుందని వారు హితవు పలికారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ లింగాల మండల మహిళా నాయకురాళ్లు

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

వల్లూరు : ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రజలు ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు అన్నారు. మండలంలోని పాపాగ్నినగర్‌లో శుక్రవారం జరిగిన డ్రైడే కార్యక్రమాన్ని ఏఎంఓ వెంకటరెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ప్రస్తుతం వర్షాకాలం కావటంవల్ల ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కొబ్బరి, టీ తొట్టెలు, మూతలేని నీటితొట్టెలు, ఖాళీ పూలకుండీలు, ఎక్కడ పడితే అక్కడ పడవేసే టైర్లలో నీటి నిల్వలు, ప్లాస్టిక్ కాఫీ కప్పుల్లో వర్షాలు పడినప్పుడు వాటిలో నీరు నిలిచి దోమలకు ఆవాసాలుగా మారుతాయని అన్నారు. ప్రజలు వారానికి ఒకసారి పనికిరాని వస్తువులను గుర్తించి వాటిలో నీరు నిల్వకుండా చేసుకోవాలని, ప్రతి రోజు ఉపయోగించే నీటి తొట్లను బాగా కడిగి ఆరబెట్టుకుని ఒక రోజు తరువాత వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఫణీంద్ర, మలేరియా సబ్ యూనిట్ అధికారి మురళి, హెల్త్ సూపర్‌వైజర్లు సుదాకర్, మమత, సీహెచ్‌ఓ దీపిక, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజలకు సూచనలు ఇస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు

ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



పులివెందులలో గిడుగు రామ్మూర్తి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్



వేంపల్లెలో గిడుగు రామ్మూర్తి చిత్ర పటంవద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్



చింతకుంటలో తెలుగుభాష దినోత్సవం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అధ్యక్షతన తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను వివరించారు. గ్రాంథిక భాష అర్థం చేసుకోవడానికి, భావ ప్రకటన చేయడానికి చాలా కష్టతరమైనదని తెలుసుకొని ప్రజలు సరళంగా మాట్లాడే వాడుక భాషలో పాఠ్యాంశ భాషగా ఉండాలని పోరాడిన వ్యక్తుల్లో గిడుగు మొదటివారన్నారు. అలాగే తెలుగు భాష గొప్పతనాన్ని చాటి చెప్పాలని వైదేయి తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ వినోదిని తెలిపారు. శుక్రవారం తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా పట్టణంలోని స్థానిక లయోలా డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.జోజిరెడ్డి అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.బాలనారాయణ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : పట్టణంలోని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ నాగలక్ష్మీదేవి ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల, చిలంకూరు, పొట్లదుర్తి గ్రామాలలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలమల్ల గ్రామంలోని తెలుగు కాసనాలు వద్ద గ్రామస్తులు వేడుకలు నిర్వహించారు.

ఘనంగా హాకీ పోటీలు



విజేత జట్టుకు బహుమతులను అందిస్తున్న హాకీ జిల్లా సెక్రటరీ శేఖర్

పులివెందుల టౌన్ : పట్టణంలోని వైఎస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శుక్రవారం నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా జిల్లా హాకీ సెక్రటరీ ఎం.శేఖర్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి హాకీ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు కడప, పెండ్లిమర్రి, పులివెందుల, వేముల నుండి బాల, బాలికల జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలలో బాలుర జూనియర్స్ విభాగంలో విన్నర్స్‌గా కడప జట్టు, రన్నర్స్‌గా పులివెందుల జట్టు నిలిచాయి. అలాగే సబ్ జూనియర్స్ బాలుర విభాగంలో పులివెందుల టైగర్ జట్టు విన్నర్స్, కడప జట్టు రన్నర్స్‌గా నిలిచాయి. అలాగే బాలికల విభాగంలో పులివెందుల జట్టు విన్నర్స్‌గాను, వేముల జట్టు రన్నర్స్‌గాను నిలిచాయి. మూడవ స్థానంలో పెండ్లిమర్రి జట్టు నిలిచింది. విజేతలైన జట్లు క్రీడాకారులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ సెక్రటరీ కళాశాల పీడీ రాజశేఖర్, జేఎన్‌టీయూ పీడీ డేవిడ్, హాకీ కోచ్‌లు అనిల్, రవి, శౌరి, ప్రదీప్‌లు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

కమలాపురం : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత మనపై ఉందని కమలాపురం జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ మధుసూదనరావు తెలిపారు. శుక్రవారం స్థానిక కోర్టు హాలులో ఐసీడీఎస్ సిబ్బందికి బాల్య వివాహాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాలను అరికట్టాలని, ఆ బాధ్యత మనపై ఉందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు చేస్తుంటారని, వారికి ముందే బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని అవగాహన కల్పించాలన్నారు. అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలని ప్రజలకు వివరించాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్లలో నిర్వహించే తల్లిదండ్రుల సమావేశాల్లో బాల్య వివాహాల గురించి, వాటి నష్టాల గురించి తెలియజేయాలన్నారు. అలాగే కోర్టు కేసులతో ఇబ్బంది పడే వారు, కేసులు వాదించుకోలేనివారికి ఆర్థిక స్తోమత లేని పేద ప్రజలకు ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సేవలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, అంగన్‌వాడీలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



ఐసీడీఎస్ సిబ్బందితో మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ మధుసూదనరావు

జాబ్ ఫెయిర్‌ను సద్వినియోగం చేసుకోండి

కమలాపురం : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నిరుద్యోగులు ప్రతి నెలా నిర్వహించే జాబ్ ఫెయిర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ కెజియా తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ భవనంలో సీడాప్ ఆధ్వర్యంలో ఫాసల్ ప్రై లిమిటెడ్ కంపెనీ నిర్వహించిన జాబ్ మేళాకు వివిధ ప్రాంతాలకు చెందిన 31 మంది హాజరయ్యారు. అందులో 25 మంది నిరుద్యోగులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెలా ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్ ఫెయిర్‌ను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకుని తమ జీవన నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలన్నారు. వెలుగు ఏపీఎం గంగాధర్ మాట్లాడుతూ నిరుద్యోగులు నిరాశనిస్పృహలకు గురికాకుండా ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహిస్తుందన్నారు. నిరుద్యోగులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ పరిసర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకుంటూ కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి ఉండవచ్చన్నారు. సీడాప్ పీఈ ప్రవీణ్ రాజ్, కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.